సీఎం రిలీఫ్ ఫండ్..
ఇక సులభతరం

- ఈనెల 15 తర్వాత ఆన్ లైన్ లోనే దరఖాస్తు
- అవకతవకలకు ఆస్కారం లేకుండా పటిష్ట చర్యలు
- నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో పథకం అమలు..
- తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్

03

చదివింది ఎంబీఏ.. చేసేది సైబర్ నేరాలు

- సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు కల్పిస్తానని నిరుద్యోగుల నుంచి వసూళ్లు
- తెలుగు రాష్ట్రాల్లో రూ.45 లక్షలు వసూలు చేసినట్లు వెల్లడి

03

www.aksharadarbar.com
శుక్రవారం 05, జూలై 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక : 131 సంపుటి :02 పేజీలు : 04 వెల : 05

తగ్గేదేలే..

వరంగల్ లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్..

- ఎమ్మెల్యే నాయిని.. మాజీ చీఫ్ విప్ వినయ్భాస్కర్ మధ్య మాటల యుద్ధం
- నిప్పు రాజేసిన హన్మకొండ బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వ్యవహారం
- ఒక్క ఇటుక తీసి చూడు.. గాంధీభవన్ కూలుతుందంటూ దాస్యం ఫైర్
- మొగోళ్లైతే గాంధీభవన్ టచ్ చేయాలంటూ ఎమ్మెల్యే నాయిని స్ట్రాంగ్ కౌంటర్
- సవాళ్లు, ప్రతిసవాళ్లతో పతాకస్థాయికి రెండు పార్టీల పొలిటికల్ వార్

02

బీఆర్ ఎస్ హనుమకొండ ఆఫీస్ ఒక్క ఇటుక తీసి చూడు... గాంధీభవన్ కూలుతుంది.. మా పార్టీ శ్రేణుల జోలికి వస్తే ఖబర్దార్.. మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరికలివి. మొగోళ్లయితే గాంధీ భవన్ ను టచ్ చేసి చూడండి.. భూకబ్జాలు చేసినోళ్లపై రౌడీషీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తం.. బాలసముద్రంలో అనుమతిలేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ ను కూలగొడ్తం.. వినయ్ భాస్కర్ అక్రమాలు ఒక్కొక్కటి బయటపెడ్తం.. నర్సంపేటలో ఏం పీకలేనోడు.. ఇక్కడికి వచ్చి ఏదో పీకుతడట.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలివి. హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం ఇప్పుడు వరంగల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. ఇప్పటికే తీవ్ర విభేదాలు నెలకొన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఈ ఆఫీస్ వ్యవహారం నిప్పు రాజేసింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది. తీవ్ర విమర్శలు, సవాళ్లు, ప్రతి సవాళ్లతో ఇద్దరి నేతల మధ్య పొలిటికల్ వార్ పతాకస్థాయికి చేరింది. తగ్గేదేలే అన్నట్లు వరంగల్ లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ ఫైట్ నడుస్తోంది. - అక్షర దర్బార్ ప్రత్యేక ప్రతినిధి

పడకేసిన పారిశుధ్యం

- సమస్యల వలయంలో పరకాల మున్సిపాలిటీ
- ఆస్పత్రి పాలవుతున్న పిల్లలు, ప్రజలు
- అలసత్వం వహిస్తున్న పాలకవర్గం...

03

పరకాల మున్సిపాలిటీ సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. పట్టణంలోని పలు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థం సరిగ్గా లేకపోవడంతో మురుగునీరు నిల్వ ఉండి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయి. దీంతో ప్రజలు, చిన్న పిల్లలు మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులతో ప్రైవేటు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది కానీ అయా కాలనీలపై కన్నెత్తి చూడడం లేదు. పరకాల మున్సిపాలిటీకి రూ.లక్షల్లో బడ్జెట్ వచ్చినా ఆ బడ్జెట్ సక్రమంగా వినియోగించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు మున్సిపాలిటీ పాలకవర్గం కాలనీల్లో పారిశుధ్యానికి ఎక్కువ సమయం కేటాయించేదని, ప్రస్తుతం పార్టీల కోసం పనిచేస్తున్నదే తప్ప ప్రజల కోసం పనిచేయట్లేదని పరకాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల దగ్గర పడుతున్న వేళ పాలకవర్గంలోని కొందరు తమ కాలనీలను చూసి చూడనట్లుగా వదిలేస్తుండటం ఇక్కడ చర్చనీయాంశమైంది.

– అక్షర దర్బార్, పరకాల

ఒక్క క్లిక్‌తో కట్టేయొచ్చు..!

- కరెంట్ బిల్లు చెల్లింపులకు క్యూఆర్ కోడ్ పద్ధతి
- తాజాగా తెరపైకి మరో కొత్త విధానం

04

ఎరువుల అక్రమ రవాణా

- దన్నసరి సొసైటీలో అడ్డు అదుపు లేకుండా బరితెగింపు...
- నష్టపోతున్న రైతన్నలు...

02

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

- ఎమ్మెల్యే నాయిని.. మాజీ ఛీప్ విప్ వినయ్‌భాస్కర్ మధ్య మాటల యుద్ధం
- నిప్పు రాజేసిన హన్మకొండ బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వ్యవహారం
- ఒక్క ఇటుక తీసి చూడు... గాంధీభవన్ కూలుతుందంటూ దాస్యం ఫైర్
- మొగోళ్లైతే గాంధీభవన్ టచ్ చేయాలంటూ ఎమ్మెల్యే నాయిని స్ట్రాంగ్ కౌంటర్
- సవాళ్లు, ప్రతిసవాళ్లతో పతాకస్థాయికి రెండు పార్టీల పొలిటికల్ వార్

తగ్గేదే లే..!

వరంగల్ లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్

అక్షర దర్బార్ ప్రత్యేక ప్రతినిధి:

బీఆర్ఎస్ హనుమకొండ ఆఫీస్ ఒక్క ఇటుక తీసి చూడు... గాంధీభవన్ కూలుతుంది.. మా పార్టీ శ్రేణుల జోలికి వస్తే ఖబర్దార్.. మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరికలివి. మొగోళ్లయితే గాంధీ భవన్‌ను టచ్ చేసి చూడండి.. భూకబ్జాలు చేసినోళ్లపై రౌడీషీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తం.. బాలసముద్రంలో అనుమతిలేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌ను కూలగొడ్తం.. వినయ్ భాస్కర్ అక్రమాలు ఒక్కొక్కటి బయటపెడ్తం.. నర్సంపేటలో ఏం పీకలేనోడు...ఇక్కడికి వచ్చి ఏదో పీకుతడట.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలను ఉద్దేశించి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలివి. హన్మకొండ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం ఇప్పుడు వరంగల్లో తీవ్ర రాజకీయ దుమారం రేపుతోంది. ఇప్పటికే తీవ్ర విభేదాలు నెలకొన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య ఈ ఆఫీస్ వ్యవహారం నిప్పు రాజేసింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మధ్య మాటల యుద్ధానికి తెరలేపింది. తీవ్ర విమర్శలు, స వాళ్లు, ప్రతిసవాళ్లతో ఇద్దరి నేతల మధ్య పొలిటికల్ వార్ పతాక స్థాయికి చేరింది. తగ్గేదేలే అన్నట్లు వరంగల్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ ఫైట్ నడుస్తోంది.

అసలేం జరిగింది..

హన్మకొండ జిల్లా భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యాలయానికి వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు నోటీసులు జారీ చేశారు. బాల సముద్రంలోని పార్టీ కార్యాలయం భవనానికి అనుమతులు లేవంటూ హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడికి తెలంగాణ మునిసిపాలిటీల చట్టం– 2019లోని సెక్షన్ 254 కింద నోటీసు జారీ చేశారు. గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కాజీపేట సర్కిల్ నుంచి ఈ నోటీసులు జూన్ 25వ తేదీన జారీ అయ్యాయి. నోటీసులు జారీ సమాచారం ఆలస్యంగా ఈనెల 2న వెలుగులోకి వచ్చింది. పార్టీ ఆఫీస్ కోసం భూ కేటాయింపు, బిల్డింగ్ పర్మిషన్ పత్రాలను మూడు రోజుల్లో అందజేయాలని పేర్కొన్నారు. లేదంటే మున్సిపల్ చట్టం 2019లోని నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే.. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నారని, ఆయన ఒత్తిడితోనే అధికారులు నోటీసులు జారీ చేశారని బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే మొన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఆఫీసు ఒక్క ఇటుక తీసి చూడు గాంధీభవన్ కూలుతుందంటూ హెచ్చరికలు జారీ చేశారు. మునిసిపల్ అధికారులు బీఆర్ఎస్ జిల్లా కార్యాలయ నిర్మాణంపై అడిగిన వివరాలను అందజేశామని చెప్పారు.

నాయిని వార్నింగ్

బీఆర్ఎస్ నాయకుల సవాళ్లు, విమర్శలపై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ప్రతిస్పందించారు. శుక్రవారం హన్మకొండ కాంగ్రెస్ భవన్‌లో నిర్వహించ ిన మీడియా సమావేశంలో దాస్యం వినయ్‌భాస్కర్‌పై విరుచుకుపడ్డారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులకు మతిభ్రమించిందని, వారు చేసిన అక్రమాలను నెగ్గించుకునేందుకు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ భవనాన్ని టచ్ చేస్తే గాంధీ భవన్ కూలుస్తామంటున్నారని, మొగోళ్లయితే గాంధీభవన్ ను టచ్ చేయాలని సవాల్ విసిరారు. ల్యాండ్ కబ్జాలు చేసినోళ్లపై రౌడీ షీట్ ఓపెన్ చేసి చెడ్డీలు మీద ఉరికిస్తమని హెచ్చరించారు. దాస్యం వినయ్ భాస్కర్ చేసిన అక్రమాలు రెండు రోజులకోటి బయటపెడుతానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు హన్మకొండ జిల్లాను నాశనం చేశారని ఫైర్ అయ్యారు. ఇక నర్సంపేటలో పీకలేని పెద్ది సుదర్శన్ రెడ్డి ఇక్కడికి వచ్చి పీకుతాడా అంటూ ఘాటుగా విమర్శించారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పినా వాళ్లు ఇంకా మారలేదన్నారు. తాను వాళ్లలా మాటలు గాలి మాటలు మాట్లాడడం లేదని, అన్ని అధారాలు ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

లక్ష్యం మేరకు మొక్కలు నాటాలి

కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : వనమహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో అటవీ, పంచాయతీరాజ్, పోలీస్, విద్య, ఆబ్కారీ, హార్టికల్చర్, వ్యవసాయ, ఇరిగేషన్ మైనింగ్, మున్సిపల్, సింగరేణి, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 26 లక్షల మొక్కలు నాటడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి కుటుంబంలో జరిగే ఏదేని శుభకార్యాలకు తప్పనిసరిగా మొక్కలు నాటే విధంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రతి ఇంటికి 6 మొక్కలు పంపిణీ చేయాలని, మొక్కలు పంపిణీ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఎఫ్ఓ వసంత, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి, డీఆర్డీఓ నరేష్ డీపీఓ నారాయణరావు, ఉద్యానవనశాఖ అధికారి సంజీవరావు, వ్యవసాయ అధికారి విజయభాస్కర్, డీఎస్పీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు షాక్ తో వ్యక్తికి గాయాలు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : కరెంట్ షాక్ కు గురై వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన గణపురం మండలం లక్ష్మారెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ రాజిరెడ్డి విద్యుత్తు స్తంభం ఎక్కి పని చేస్తుండగా ప్రమాదవశాత్తు షాక్ కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో ఒక్కసారిగా స్తంభంపై నుంచి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధితుడిని కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.

బీజేపీ యువ మోర్చా నాయకుల అరెస్టు

అక్షర దర్బార్, మల్హర్ : గ్రూప్–1 పరీక్షలో జరిగిన అవకతవకలపై బీజేవైఎం ఆధ్వర్యంలో టీఎస్ పీఎస్సీ ముట్టడి కార్యక్రమం సందర్భంగా శుక్రవారం కొయ్యూరు పోలీసులు బీజేవైఎం అధ్యక్షులు నూకల మహేందర్, లింగన్నపేట అశోక్ లను ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు.

ఎరువుల అక్రమ రవాణా..

- దన్నసరి సొసైటీలో అక్రమార్కుల బరితెగింపు
- బ్లాక్ మార్కెట్ కు సబ్సిడీ ఎరువులు
- తీవ్రంగా నష్టపోతున్న రైతన్నలు
- పట్టించుకోని అధికారులు
- చర్యలు తీసుకోవాలని అన్నదాతల వేడుకోలు

సొసైటీ నుంచి అక్రమంగా తరలిస్తున్న వైనం

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండల కేంద్రంలోని దన్నసరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. సబ్సిడీపై రైతులకు అందించాల్సిన యూరియా అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తోంది. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. బ్లాక్ లో అక్రమ వ్యాపారం సాగుతున్నా చర్యలు తీసుకోకపోవడం వెనుక మతలబు ఏంటని పలువురు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. సొసైటీల ద్వారా ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు యూరియా బస్తాకు రూ.270కి అందిస్తోంది. అయితే అక్రమార్కులకు మాత్రం సొసైటీలు వందలాది బస్తాలను తరలించి బ్లాక్ మార్కెట్ లో రైతులకు సుమారు రూ.300 నుండి రూ.320 విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సబ్సిడీ పై విక్రయించల్సిన యూరియా బస్తా బ్లాక్ లో అధిక ధర పలుకడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం రైతులను రాజు చేయడమే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ సబ్సిడీలపై ఎరువులను అందిస్తుంది కానీ అక్రమ వ్యాపారాన్ని అడ్డుకోలేకపోతోందని ప్రజలు వాపోతున్నారు. ధన్నసరి సొసైటీలో పెరుగుతున్న అక్రమాలకు చెక్ పెట్టాలని పలువురు రైతులు కోరుతున్నారు. అక్రమాలకు పాల్పడుతున్న అధికారులపై ఉక్కు పాదం మోపాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రైతులను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక | వరంగల్ | శుక్రవారం 05.07.2024

పరకాల పట్టణంలో అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ

పరకాలలో పడకేసిన పారిశుద్ధ్యం

- సక్రమంగా లేని డ్రైనేజీ వ్యవస్థ
- వ్యాప్తి చెందుతున్న దోమలు
- విజృంభిస్తున్న విష జ్వరాలు
- ఆసుపత్రుల పాలవుతున్న పిల్లలు, ప్రజలు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- అలసత్వం వహిస్తున్న పాలకవర్గం

అక్షర దర్బార్, పరకాల : తేలికపాటి వర్షాలతో పరకాల పట్టణంలోని పలు కాలనీలు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్ల మురుగునీరు నిలవ ఉండడంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. మురుగు నీటి వల్ల ప్రజలు దోమకాటుతో వ్యాధుల బారిన పడుతున్నారు. చాలామంది మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులతో ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు, వైద్య సిబ్బంది కానీ అయా కాలనీలపై కన్నెత్తి చూడడం లేదు. పరకాల మున్సిపాలిటీకి రూ.లక్షల్లో బడ్జెట్ వచ్చినా ఆ బడ్జెట్ సక్రమంగా వినియోగించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకప్పుడు మున్సిపాలిటీ పాలకవర్గం కాలనీల్లో పారిశుద్యానికి ఎక్కువ సమయం కేటాయించే దని, ప్రస్తుతం పార్టీల కోసం పనిచేస్తున్నదే తప్ప ప్రజల కోసం పనిచేయట్లేదని పరకాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల దగ్గర పడుతున్న వేళ పాలకవర్గంలోని కొందరు తమ కాలనీలను చూసి చూడనట్లుగా వదిలేస్తుండటం చర్చనీయాంశమైంది.

- వత్తా లేని ఫాగింగ్

పట్టణంలో పారిశుద్ధ్యంపై సంబంధిత అధికారులు ఏ మాత్రం జాగ్రత్తలు తీసుకోకపోవడంతో పలు కాలనీల్లో వ్యాధులు ప్రబలుతున్నాయి. డ్రైనేజీలు దోమలకు నిల యాలుగా మారినందువల్ల పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడతున్నారు. శానిటేషన్ సిబ్బంది దోమల నివారణకు ఫాగింగ్ చేయకపోవడం, చెత్తకుండీల వద్ద బ్లీచింగ్ పౌదర్ చల్లకపోవడంతో అపరిశుభ్రత నెలకొంటుంది. పలు కాలనీల్లో పిల్లలు, వృద్ధులు, యువత అనే తేడా లేకుండా వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా విష జ్వారాల ప్రబలకుండా మున్సిపల్ అధికారులు స్పందించి దోమల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఫాగింగ్ మిషన్లు కొత్తవి కొంటాం

పరకాల మున్సిపల్ కమిషనర్ కే. నరసింహ పరకాల మున్సిపాలిటీ కమిషనర్ నరసిం హను వివరణ కోరగా ఫాగింగ్ మిషన్లు రిపేర్ లో ఉన్నాయని, వాటిని రిపేర్ చేయిస్తే పనిచేయలేని పరిస్థితిలో ఉన్నాయని చెప్పారు. ఈనెల 8న కౌన్సిల్ సమావేశంలో బడ్జెట్ ప్రవేశపెట్టి కొత్త మిషన్ లు కొంటామని తెలిపారు. బ్లీచింగ్ పౌదర్ ఉంది త్వరలో కాలనీల్లో వేయిస్తామని తెలిపారు.

అమ్మ పేరుతో ప్రతిఒక్కరూ ఒక మొక్క నాటాలి

డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించిన కార్యక్రమం ("ఏక్ పేడ్ మా కే నామ్") అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలి అనే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దామెర మండలం లాదెళ్ల గ్రామంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రభారి డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, మండల నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జంగిలి నాగరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, ముత్యాల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, యువ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న పెసరు విజయచందర్ రెడ్డి

స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్టీసీ అధికారులు

ఏటూరునాగారంలో బస్ డిపో ఏర్పాటు!

- నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- కలెక్టర్ దివాకర టిఎస్

అక్షర దర్బార్, ఏటూరునాగారం: ఏటూరు నాగారంలో ఆర్టీసీ బస్ డిపో నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ దివాకర టీజీ ఆర్టీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఏటూరునా గారం మండల కేంద్రంలో పాత బస్టాండ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిపోలో కావాల్సిన బంకు, వాహనాల సర్వీసింగ్ షెడ్, సీసీ రోడ్డు తదితర డిజైనింగ్ నమూనా ప్రతిపా దనలు సిద్ధం చేసి త్వరితగతిన సమర్పించాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో టీజీ ఆర్టీసీ ఈఈ భాస్కర్, డీఎం సురేష్, డీటీ రాజేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికలు వెంటనే నిర్వహించాలి

బీఆర్ఎస్వీ నడికూడ మండల అధ్యక్షుడు వెంకటేష్

అక్షయ దర్బార్, పరకాల : స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వ హించాలని బీఆర్ఎస్వీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి వెంకటేష్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వ హించక పోవడంతో సర్పంచులు లేక పాలన వ్యవస్థ గాడి తప్పిందని వాపోయారు. సర్పంచ్ ఎన్నికలు నిర్వ హించకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచి పోయాయని, గత ఆరు నెలలుగా నిధులు విడుదల చేయకపోవడంతో సఫాయి కార్మికులకు జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వం వెంటనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు.

'పంచాయతీ'కి పగుళ్లు

- లక్షల్లో నిధులు నీళ్లపాలు..?
- ఏఈ పర్యవేక్షణ లోపంతో నాసిరకం పనులు

అక్షర దర్బార్, మల్లూర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీల భవనా లతో సహ ఇతర అభివృద్ధి పనుల కోసం ఏటా కోట్లాది రూపాయలు నిధులు కేటాయిస్తుండగా కాంట్రాక్టర్ ల కక్కుర్తితో పాటు ఏఈ, డిఈల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రభుత్వాలు వెచ్చించిన నిధులు నాసిరకం పనులతో మూన్నాళ్ల ముచ్చటగా మారాయి. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన తాడిచర్ల పంచాయతీ పక్కా భవనానికి ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ 20 లక్షలతో పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టి ప్రారంభించారు. కాగా కాంట్రాక్టర్ ఈ భవన నిర్మాణం పనులు నాసిరకంగా చేయడంతో పాటు పంచాయతీ రాజ్ ఏఈ.డీఈల పర్యవేక్షణ లేకపోవడంతో రూ ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మించిన భవనం మొత్తం పగుళ్లు తేలి పక్కా పంచాయతీ భవనం మూన్నాళ్ల

ముచ్చటగా మారిందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ భవనం ప్రారంభమై నెలలు గడవక ముందే ఎక్కడికక్కడ పగళ్లు తేలినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాసిరకం పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ తో పాటు పర్యవేక్షణ చేయని సంబంధిత అధి కారులపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతు న్నారు.

వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు

అక్షర దర్బార్, నర్సంపేట : శనివారం నిర్వహించనున్న సామూహిక వనమహోత్సవాన్ని విజయ వంతం చేయాలని నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామంలోని టీటీడబ్ల్యూ ఆర్, సైనిక్ పాఠశాల, కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహంలో మొక్కలు నాటే ప్రదేశాన్ని అధికారులతో కలిసి రవీందర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, కలెక్టర్ హాజరువు తారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హరిబాబు, బ్లాక్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు ఎల్లి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టి సారంగపాణి పాల్గొన్నారు.

అశోక్ నగర్ లో పరిశీలిస్తున్న రవీందర్ రావు, అధికారులు

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

సీఎం రిలీఫ్ ఫండ్.. ఇక సులభతరం

- ఈనెల 15 తర్వాత ఆన్‌లైన్ లోనే దరఖాస్తు..
- అవకతవకలకు ఆస్కారం లేకుండా పటిష్ఠ చర్యలు
- నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో పథకం అమలు..
- తెలంగాణ ప్రజలకు రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్

అక్షర దర్బార్, ప్రత్యేక ప్రతినిధి: ముఖ్యమంత్రి సహాయ నిధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. నిధులు పక్కదారి పట్టకుండా పారదర్శకతతో పథకం అమలు చేసేందుకు సిద్ధమయ్యారు. ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) దరఖాస్తులను ఇక నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా cmrf.telangana.gov.in అనే వెబ్‌సైట్‌ను రూపొందించారు. మంగళవారం (జూలై 2వ తేదీ) సాయంత్రం.. సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వెబ్‌సైట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధులు పక్కదారి పట్టాయని.. ఎన్నికల ముందు వేలాది చెక్కులు మిస్సయ్యాయనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించిన రేవంత్ సర్కార్ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ఇక నుంచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసే విధానాన్ని తీసుకొచ్చింది. జూలై 15 తర్వాతి నుంచి సీఎంఆర్ఎఫ్ ధరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరిస్తామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.



- 15 నుంచి ఆన్ లైన్ లో మాత్రమే..

ఇక నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తులను సీఎంఆర్ఎఫ్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈనెల 15 తర్వాత నుంచి ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తులను స్వీకరిస్తారు. సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలు తీసుకుని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు తమ సిఫార్సు లేఖను జత చేసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అప్లికేషన్‌లో దరఖాస్తుదారుల బ్యాంక్ అకౌంట్ నెంబర్‌ను తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుంది. వివరాలను వెబ్‌సైట్లోకి అప్‌లోడ్ చేసిన తర్వాత సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించిన ఒక కోడ్ ఇస్తారు. ఆ కోడ్ ఆధారంగా మన అప్లికేషన్‌ను ట్రాక్ చేయొచ్చు. ఆన్‌లైన్లో వివరాలు సమర్పించిన తర్వాత ఒరిజినల్ మెడికల్ బిల్లులను సచివాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ద్వారా వచ్చిన అప్లికేషన్‌ను సంబంధిత ఆస్పత్రులకు పంపించి ఓ నిర్ధారణకు వస్తారు. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే సీఎంఆర్ఎఫ్ అప్లికేషన్‌ను ఆమోదించి చెక్కును సిద్ధం చేస్తారు. దరఖాస్తు సమయంలో ఇచ్చిన బ్యాంక్ అకౌంట్ నంబర్‌ను చెక్ మీద ముద్రిస్తారు. దీని వల్ల చెక్ పక్కదారి పట్టే అవకాశం ఉండదు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు చెక్‌లను స్వయంగా దరఖాస్తుదారులకు అందజేస్తారు.

నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న సైబర్ క్రైం ఏసీపీ

చదివింది ఎంబీఏ.. చేసేది సైబర్ నేరాలు

- సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు కల్పిస్తానని నిరుద్యోగుల నుంచి వసూళ్లు
- తెలుగు రాష్ట్రాల్లో రూ.45 లక్షలు వసూలు చేసినట్లు వెల్లడి

అక్షర దర్బార్, హనుమకొండ: సాఫ్ట్‌వేర్ ఉద్యోగవకాశాలు కల్పిస్తానంటూ రూ.లక్షల్లో నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన సైబర్ నేరస్థుడిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ విభాగం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. నిందితుడి నుంచి సుమారు రూ.2 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు సైబర్ క్రైమ్ విభాగం ఏసీపీ విజయ్‌కుమార్ వివరాలను మీడియాకు వెల్లడించారు. అంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లా చట్రాయి మండలం చిట్టాపూర్ గ్రామానికి చెందిన పొనగంటి సాయితేజ(28) ఎంబీఏ పట్టా అందుకున్నాడు. కొన్ని కంపెనీల్లో పెట్టుబడి పెట్టి నష్టపోవడంతో పాటు జల్సాలకు అలావాటు పడ్డాడు. దీంతో సులభంగా డబ్బు సంపాదించాలని అనుకున్నాడు. తనకన్న కంప్యూటర్ పరిజ్ఞానంతో ఉద్యోగ అవకాశాలు కల్పించే కొన్ని వెబ్ సైట్లను వేదికగా ఎంచుకున్నాడు. ఈ వెబ్‌సైట్లలో తమ వివరాలను నమోదు చేసుకున్న నిరుద్యోగులకు సంబంధించిన సెల్‌ఫోన్ నంబర్లను సేకరించి సంబంధిత నిరుద్యోగులకు బ్యాక్ డోర్ ద్వారా సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని వారి ఫోన్లకు సంక్షిప్త సమాచారం పంపించేవాడు. ఇలాంటి మేసేజ్‌లకు స్పందించే నిరుద్యోగుల నుంచి ఈ సైబర్ నేరగాడు ఇంటర్యూ, పరీక్షలు, ట్రైనింగ్ అంటూ రూ. లక్షల్లో డబ్బు వసూళ్ళకు పాల్పడేవాడు. ఇదే తరహాలో నిందితుడు సాయితేజ హనుమకొండ ప్రాంతంలోని ఓ నిరుద్యోగి నుంచి సూమారు రూ.3 లక్షలకు పైగా డబ్బు వసూలు చేసి ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో ఖంగుతిన్న భాధితుడు తాను మోసపోయినట్లు గుర్తించి వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేశాడు. తక్షణమే స్పందించి కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైమ్స్ పోలీసులు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ దర్యాప్తు బృందం సైబర్ నేరాలకు పాల్పడుతున్న నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సూమారు 35 మంది నిరుద్యోగుల నుండి సూమారు రూ.45 లక్షలు వసూలు చేసినట్లుగా నిందితుడు పోలీసుల ఎదుట అంగీకరించాడు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైమ్స్ విభాగం ఏర్పాటు చేసిన తర్వాత తొలిసారి అతి కొద్ది సమయంలో కేసు నమోదు చేసి నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏసీపీ విజయ్‌కుమార్, ఇన్ స్పెక్టర్ రవి, ఎస్సైలు శివ, చరణ్ కానిస్టేబుళ్లు ఆంజనేయులు, మహేందర్, రాజు, సంపత్‌లను పోలీస్ కమిషనర్ ఝూ అభినందించారు.

ఒక్క క్లిక్‌తో కట్టేయొచ్చు!

- కరెంట్ బిల్లు చెల్లింపులకు క్యూఆర్ కోడ్ పద్ధతి
- తాజాగా తెరపైకి మరో కొత్త విధానం

అక్షర దర్బార్, హైదరాబాద్:
ఈ నెల 1వ తేదీన థర్డ్ పార్టీ పేమెంట్ యాప్స్ నుంచి బిల్లులను చెల్లించడం నిలిపివేసిన నేపథ్యంలో విద్యుత్ బిల్లులను చెల్లించే వినియోగదారులకు (ఉత్తర తెలంగాణ) విద్యుత్ పంపిణీ సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. పేమెంట్ యాప్స్ స్థానంలో కొత్తగా ఇంటి వద్ద నుంచే బిల్లులు చెల్లించే వెసులుబాటును కల్పించారు. అదే క్యూఆర్ కోడ్ విధానం. ఇంటి వద్ద మీటర్ రీడింగ్ తీసినప్పుడు బిల్లు కింద ఈ క్యూఆర్ కోడ్ను ఇస్తారు. దాని ద్వారా మీకు నచ్చిన పేమెంట్ యాప్ ద్వారా విద్యుత్ బిల్లును చెల్లించే వెసులుబాటును విద్యుత్ పంపిణీ సంస్థ తీసుకువచ్చింది. ముందుగా ఇళ్లలో మీటర్ల నుంచి రీడింగ్ తీశాక వచ్చే బిల్లు కిందే క్యూఆర్ కోడ్ ముద్రించి ఉంటుంది. వినియోగదారులు తమ మొబైల్స్ ద్వారా క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి డెబిట్, క్రెడిట్ కార్డులు, యూపీఐ, నెట్ బ్యాంకింగ్ తదితర విధానాల్లో బిల్లులను చెల్లించే వెసులుబాటును ఎన్పీడీసీఎల్ తీసుకువచ్చింది. ఇలా ఈజీగా బిల్లులను చెల్లించేలా ఏర్పాట్లు చేసింది.

- పైలట్ ప్రాజెక్టుగా...

ఇలా క్యూఆర్ కోడ్ ద్వారా విద్యుత్ బిల్లును చెల్లించే వెసులుబాటును ముందుగా ఎన్పీడీసీఎల్ పైలట్ ప్రాజెక్టుగా కొన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల (ఈఆర్వో) పరిధిలో ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది. అక్కడ వచ్చిన ఫలితాల ఆధారంగా దశలవారీగా డిస్కంల పరిధిలోని అన్ని జిల్లాల్లో క్యూఆర్ కోడ్ బిల్లులు రానున్నాయని అధికారులు తెలిపారు. ఈ విధానంగా పూర్తిస్థాయిలో అమలైతే వినియోదారుడికి విద్యుత్ బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఆటంకం ఏర్పడదు. ఇప్పటికే విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థ యాప్, వెబ్సైట్లలో బిల్లులను చెల్లిస్తున్నారు. ఇప్పుడు వాటికి క్యూఆర్ సిస్టమ్ అదనం.

- థర్డ్ పార్టీ యాప్ ద్వారా బ్రేక్

జులై 1వ తేదీన విద్యుత్ పంపిణీ సంస్థలు ఫోన్ పే, పేటీఎం, అమెజాన్ పే వంటి థర్డ్ పార్టీ యాప్స్ ద్వారా విద్యుత్ బిల్లులను చెల్లించే విధానాన్ని నిలిపివేసిన సంగతి తెలిసిందే. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం జులై 1 నుంచి ఆయా సంస్థలు విద్యుత్ బిల్లుల చెల్లింపులను నిలిపివేశాయి. ఇక నుంచి డిస్కం వెబ్ సైట్ లేదా టీజీఎస్పీడీసీఎల్ మొబైల్ యాప్ లో కరెంటు బిల్లులు చెల్లించాలని వినియోగదారులకు ముఖ్య గమనికను చేరవేసింది. ఈ చెల్లింపులు గత సోమవారం నుంచి అమల్లోకి రావటం గమనార్హం.

మొక్కను నాటుతున్న కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: వనమహోత్సవంలో భాగంగా మహా ముత్తారం కేజీబీవీ పాఠశాలలో శుక్రవారం కలెక్టర్ రాహుల్ శర్మ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో, ప్రభుత్వ భూముల్లో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీఓ నారాయణరావు, డీఆర్డీఓ నరేష్ పాల్గొన్నారు.

సీఐకి కాంగ్రెస్ శ్రేణుల శుభాకాంక్షలు

అక్షర దర్బార్, పరకాల : పరకాల నూతన సీఐగా పదవీ బాధ్యతలు స్వీకరించిన వడ్లూరి క్రాంతి కుమార్ ను కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, కౌన్సిలర్లు, సమన్వయ కమిటీ, పట్టణ కమిటీ, నాయకులు పాల్గొన్నారు.

సీఐని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు